


నాణ్యమైన విద్య, మౌలిక వసతులు

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 06 ఆగస్టు , 2026 | పేజీలు :7

# చెత్తరహిత మిర్యాలగూడే లక్ష్యం

## కలెక్టర్ చంద్రశేఖర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గాంధీ జయంతి నాటికి మిర్యాలగూడ మున్సిపాలిటీని పూర్తిస్థాయి చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ సూచించారు. మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి మున్సిపాలిటీ అమలు చేస్తున్న కార్యక్రమాలపై నిర్వహించిన సమీక్షలో ఆయన పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.పట్టణ పరిశుభ్రత ప్రజారోగ్యానికి మూలాధారమని పేర్కొంటూ, ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించి బయో మైనింగ్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. శానిటేషన్ సిబ్బంది ఆన్‌లైన్ హాజరు నమోదు తప్పనిసరిగా అమలు చేయాలని, విధులకు గైర్హాజరయ్యే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్, వార్డు అధికారులు ప్రతి రోజూ వార్డుల్లో పర్యటిస్తూ పారిశుద్ధ్య పరిస్థితిని పర్యవేక్షించాలని కోరారు. ప్రస్తుతం పట్టణంలో గుర్తించిన చెత్త వేసే ప్రాంతాలను పూర్తిగా తొలగించి అక్టోబర్ 2 నాటికి చెత్తరహిత మున్సిపాలిటీగా మార్చే కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి రోజు ఫాగింగ్ నిర్వహించడంతో పాటు ఈ శుక్రవారం నుంచి "ఫ్రైడే డ్రైడే" కార్యక్రమాన్ని అమలు చేయాలని, అక్టోబర్ 2 నుంచి ప్రతి ఇంటిలో నాలుగు రకాలుగా చెత్త వేరు చేసే విధానం అమలు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం 32 వార్డులకు గాను 25 వార్డుల్లో, 356 బ్లాకులకు గాను 332 బ్లాకుల్లో పనులు పూర్తయ్యాయని అధికారులు తెలియజేయగా, మిగిలిన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి పనులను అత్యంత ప్రాధాన్యంతో పూర్తి చేయాలని కోరారు. పారిశుద్ధ్య నిర్వహణలో హాస్పిటల్, బస్టాండ్, కూరగాయల మార్కెట్, వైకుంఠధామం వంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి రోజు తాగునీరు, విద్యుత్ సరఫరాపై పర్యవేక్షణ కొనసాగించాలని కోరారు. ఎన్ఎస్పీ క్యాంపు, చింతపల్లి, అడవిదేవులపల్లిలో సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు సహకరించాలని, విద్యుత్ స్తంభాలు, వైర్ల కేటాయింపుపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్, శాసనసభ్యుడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వైకల్య గుర్తింపు కేంద్రం, ఊయల కేంద్రం, డేటా ఎంట్రీ కేంద్రాలను ప్రారంభించి రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్, డీసీహెచ్ఎస్ డాక్టర్ మాతృ, ఆర్డీవో రమణారెడ్డి, డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితా ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఆర్‌డిఓ, తహాశీల్దార్‌తోపాటు బిఎల్‌ఓ సూపర్‌వైజర్లు, బిఎల్‌ఓలతో బుధవారం సూర్యాపేట మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఎన్యూమరేషన్ ఫారాల క్షేత్రస్థాయి పరిశీలన సమావేశంలో ప్రధానంగా ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణ, డేటా నమోదుపై క్షుణ్ణంగా సమీక్షించారు. ప్రజల నుంచి వచ్చిన ఫారాలను క్షేత్రస్థాయిలో రివెరిఫికేషన్ చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా అన్ కలెక్టెడ్ ఫారాలకు సంబంధించి అబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్ కేటగిరిల వారి వివరాలను పక్కాగా నిర్ధారించుకోవాలని చెప్పారు. ఎక్కడైనా డూప్లికేట్ ఓట్లు లేదా ఒకే రకమైన సమాచారం నమోదై ఉంటే వాటిని వెంటనే గుర్తించి సరి చేయాలని ఆదేశించారు. సవరణ ప్రక్రియకు గడువు పొడిగించినందున లభించిన కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఏ ఒక్క అర్హుడి ఓటు మిస్ కాకుండా, ఎలాంటి తప్పుల్లేని ఓటర్ల జాబితాను సిద్ధం చేసే బాధ్యత బిఎల్‌ఓలు, సూపర్‌వైజర్లపై ఉందన్నారు. కలెక్టరేట్ అధికారులు సైతం మండలాల వారీగా డేటాను క్రాస్ చెక్ చేస్తున్నారని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారంలో డిక్లరేషన్ ఇచ్చేటప్పుడు ఒక్క చోటే దరఖాస్తు చేస్తున్నాం అని సంతకం చేస్తారని గుర్తు చేశారు. ఒకవేళ కావాలని డూప్లికేట్ ఫారాలు సమర్పించినా, తప్పుడు వివరాలు ఇచ్చినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్‌డిఓ వేణుమాధవ రావు, తహాశీల్దార్ సాయి గౌడ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ పోరుబాట




**ప్రజాపక్షం/చండూరు:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలన విధానాలకు నిరసనగా ఈనెల 6 నుండి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్న సిపిఐ ప్రజారజాతాను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య పిలుపునిచ్చారు. బుధవారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాదగోని నర్సింహ్మ భవనంలో నిర్వహించిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశానికి రామలింగయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పాలనలో నిరుద్యోగం పెరిగిపోయిందని ,నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని అన్నారు. కార్మికుల హక్కులపై జరుగుతున్న దాడులు , ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వంటి అనేక అంశాలపై మోదీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడమే ఈ యాత్రల ప్రధాన ఉద్దేశం అని అన్నారు. అందులో భాంగంగా ఈ నెల 7వ తేదీన చండూరు మండలంలో ప్రారంభమయ్యే ప్రచార జాతాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ , సిపిఐ జిల్లా సమితి సభ్యులు తిప్పర్తి రాములు , మండల పార్టీ కార్యవర్గ సభ్యులు దోటి వెంకన్న, కర్నాటి వెంకటేశం , జెల్ల శ్రీను , బండమీది వెంకన్న, సిహెచ్ ఊషయ్య , గంట రమేష్ , ఇరిగి సంజీవ , పల్లె శంకరయ్య , గడ్డం నవీన్ , కొంగ్రెడ్డి సాయి కుమార్ , దోటి యాదయ్య , శివర్ల లింగస్వామి , అందిర్క పరమేష్ , జోగు రమేష్ , కస్తాల సర్పంచ్ లేదన్న సత్యనారాయణ, వెంకటేశ్వర్లు , జగన్ ,దశరథ, కురుపాటి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

## నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి

### మేకల అభినవ్ స్టేడియంలో అండర్-16 క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు ప్రారంభం




# పెన్షన్ కోసం వెళ్లి ప్రాణాలు కోల్పోయిన వృద్ధురాలు...



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం పోల్యానాయక్ తండాకు చెందిన మాజీ వార్డు సభ్యురాలు రమావత్ గుగాని బుధవారం ఉదయం వృద్ధాప్య పెన్షన్ తీసుకునేందుకు మూడుదండ్ల గ్రామానికి వెళ్లగా ఆకస్మాత్తుగా గుగానికి గుండెపోటు రావడంతో ఒక్కసారిగా కుప్పకూలీ అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామస్తుల కథనం ప్రకారం తండాలోనే పెన్షన్ పంపిణి చేయాలని పలుమార్లు అధికారులను కోరినా స్పందన లేకపోవడంతో ప్రతి ఒక్కరు సమీప గ్రామమైన మూడుదండ్లకు వెళ్ళి పెన్షన్ తీసుకోవాల్సి వస్తుందని ఈ తరుణంలోనే వృద్ధురాలు మరణించడం జరిగిందని వాపోయారు. అంతే కాకుండా పోస్టుమ్యాన్‌పై కూడా గ్రామస్థులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి మరి పెన్షన్‌లను అందజేస్తున్నారని మూడుదండ్ల గ్రామానికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పోల్యానాయక్ తండాకు వచ్చి పెన్షన్ ఇవ్వకుండా వృద్ధురాలి మరణానికి కారణమయ్యారని అన్నారు. పెన్షన్ పంపిణిలో ప్రభుత్వం అందించే రూ.2016లలో కేవలం రూ. 2000 లబ్ధిదారులకు అందిస్తూ మిగిలిన రూ. 16లను ఇవ్వకుండా పంపిణి దారులు వద్దే ఉంచుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించి పెన్షన్ గ్రామాలకే వచ్చి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, వృద్ధురాలి మృతికి కారణకులైన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## ఎమ్మెల్యేకు సన్మానం

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** తుంగతుర్తి మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే మందుల సామేల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్‌లను బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గ్రంథాలయ చైర్మన్ వీరబోయిన గంగరాజు యాదవ్ శాలువాలతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. నియోజక వర్గ కేంద్రానికి అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన అజయ్ కుమార్, జై సమ్మిదాన్ మండలం కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ క్యాస్ట్రో, మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గీతకార్మిక సంఘ రాష్ట్ర నాయకులకు సన్మానం

**ప్రజాపక్షం/నడిగూడెం:** కల్లుగీత కార్మికుల హక్కుల కోసం, రక్షణ కోసం నిరంతరం అవిశ్రాంత కృషి చేస్తున్న కల్లుగీత కార్మికుల రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లకొండ వెంకటేశ్వర్లు లను మండల పరిధిలోని రత్నవరం గ్రామంలో బిసి హక్కుల సాధన సమితి నియోజక వర్గ అధ్యక్షురాలు మండవ నాగమణి నేతృత్వంలో ఘనంగా శాలువతో సన్మానించారు. కార్యక్రమం అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేసియాను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికుల భార్యకు పెన్షన్ అందించాలని, 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు నెలకు 4వేల పెన్షన్ అందించాలని తెలిపారు.

## పిఆర్‌సిని ప్రకటించాలి

**ప్రజాపక్షం/నడిగూడెం:** రాష్ట్ర ప్రభుత్వం వేతన సవరణ సంఘాన్ని నియమించి మూడు సంవత్సరాలు కావస్తుందని,ప్రభుత్వం కాలయాపన చేయకుండా పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి గుండు అనంతరాములు కోరారు. బుధవారం ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ వైద్య శాఖ ఉద్యోగి జిల్లా అవార్డు గ్రహిత ఏనుగుల సైదులు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి ఖలీల్ అహ్మద్, లావూరి బాలాజీనాయక్, ఎండి ఇబ్రహీం, దున్న అంజయ్య, రణబోతు అప్పిరెడ్డి పాల్గొన్నారు.



## అన్నదాతలకు పోలీసులు అండగా ఉండాలి




**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** అన్నదాతలకు పోలీసులు అండగా ఉండాలని బిఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. ఇటీవల కాలంలో నేరేడుచర్ల మండల వ్యాప్తంగా రైతులకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లు, కాపర్‌వైర్లు, ఇతర సామాగ్రి చోరీలకు గురై రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, చోరీలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ బుధవారం స్థానిక ఎస్ఐ గోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షభావ పరిస్థితులు ఒకపక్క రైతులను వెంటాడుతున్నాయని, మరోపక్క మోటార్లు కాలిపోతు ఇబ్బందులు పడుతున్ననేపథ్యంలో గుర్తు తెలియనివ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్ పరికరాలు అపహరిస్తుంటే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. పోలీసులు దృష్టి సారించి ఇలాంటివి జరగకుండా చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో పల్లెపంగు నాగరాజు, రాంరెడ్డి, అంబటి నాగయ్య, కంపసాటి రామ్మూర్తి, అంబటి మాదవి, మాతంగి శేఖర్, అరె శ్రీకాంత్, షేక్ నాగుల్‌మీరా పాల్గొన్నారు.

## వర్షపు నీటిని సంరక్షించుకోవాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం వర్షపు నీటిని సంరక్షించి భవిష్యత్‌లో ముందు తరాల వారు కూడా నీటి కోసం ఇంటికి ఇంకుడు గుంతలు ప్రభుత్వమే నిర్మిస్తుందని, వీటిని మనందరం సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో వనజ, సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య లు కోరారు. బుధవారం మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకుడు గుంతలను నిర్మించుకునే వారికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తుందని, ప్రభుత్వ అధికారుల సూచనల ప్రకారం



గుంతల వైశాల్యం నిర్ధారించుకుని నిర్మించుకోవాలని వారు గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ఇబ్రహీం, ఎపివో సురేష్, పంచాయతీ కార్యదర్శి బాలసైదులు, ఫీల్డ్ అసిస్టెంట్ సరిత పాల్గొన్నారు.

## హామీలను వెంటనే అమలు చేయాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈనెల 2న అమరవీరుల యాదిలో మహబూబాబాద్‌లో ప్రారంభమైన గీతన్నల చైతన్య యాత్ర సూర్యాపేట జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా బుధవారం ఖమ్మం క్రాస్ రోడ్డులో యాత్ర బృందానికి పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం పిఎస్ఆర్ సెంటర్, పూల సెంటర్, పోస్ట్‌ఆఫీస్, కోర్టు సెంటర్, పాత బస్టాండ్ మీదుగా పురవీధుల్లో మోకు, ముస్తాదులు, తాటి, ఈత కొమ్మలు చేత పట్టుకొని మోటారు సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ జిఓ ప్రకారం 50 సంవత్సరాలు పైబడిన గీత కార్మికులందరికి ఫించన్ ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఉన్న కోటి తాటి, ఈత చెట్లకు నెంబర్లు వేసి చెట్లను రక్షించాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్గూరి గోవింద్ అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో రాష్ట్ర నాయకులు చౌగాని సీతారాములు, గౌని వెంకన్న, కొండం కరుణాకర్, మడ్డి అంజిబాబు, గౌని సాంబయ్య, తుమ్మల సైదయ్య, ఉయ్యాల నగేష్, గునగంటి కృష్ణ పాల్గొన్నారు.

## డ్రగ్స్, మత్తు పదార్థాల వాడకం నివారణపై అవగాహన

**ప్రజాపక్షం/నడిగూడెం:** డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటే యువతకే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి యువత ముందుండాలని స్థానిక ఎస్ఐ తేజస్విని విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని కెఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు బానిసలు కావడం వల్ల కుటుంబాలు చిద్రమవుతున్న తీరును విద్యార్థులకు వివరించారు. అంతకు ముందు కళాశాల ఆవరణలో యాంటిడ్రగ్స్ పోస్టర్లను ఆవిష్కరించారు. నూతన ఎస్ఐ తేజస్వినిని ప్రిన్సిపాల్ సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయనాయక్, అధ్యాపకులు జానిపాషా, శ్రీధర్, కృష్ణ, మహేష్ పాల్గొన్నారు.




## విద్యార్థి దశ నుండే సైబర్ నేరాలపై అవగాహన అవసరం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** విద్యార్థి దశ నుంచే సాంకేతికతపై అవగాహనతో పాటు, నేరాల పట్ల అప్రమత్తత ఎంతైనా అవసరమని హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు అన్నారు బుధవారం పట్టణంలోని గ్రీన్‌వుడ్ స్కూల్‌లో సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులో ఎస్ఐ నరేష్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేడు సాంకేతికత పెరుగుతున్న కొద్ది సైబర్ నేరాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## మహిళాభివృద్ధికి కాంగ్రెస్ కృషి

**ప్రజాపక్షం/నడిగూడెం:** తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని సర్పంచ్ దున్న శ్రీనివాస్ తెలిపారు. బుధవారం నడిగూడెం గ్రామ పంచాయతీ లో నిర్వహించిన మహిళ సభలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో మహిళల అవసరాలను గుర్తించి సభలో తీర్మాణం చేసి అమలు చేసేందుకు ప్రభుత్వం మహిళ సభలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల సహకారంతో మహిళ సభలో తీర్మానించిన అంశాలను ప్రాధాన్యతల మేరకు అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు దున్న మనీషా, పోలేబోయిన విజయ, కాసాని శైలజ, మహిళ ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.

## నిధుల ప్రణాళికపై మండలస్థాయి సమావేశం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 16వ ఆర్థిక సంఘం సూచనల మేరకు మండల ప్రత్యేక అధికారి, ఎంపిడివో సోమసుందర్‌రెడ్డి అధ్యక్షతన 2026/27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బ్లాక్ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్, నిధుల ప్రణాళిక బుధవారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి సంబంధించిన టైడ్ , అన్‌టైడ్ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. గ్రామాల అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలను స్వీకరించి, బ్లాక్ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్‌కు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో ఎంపివో నాగరాజు, మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జైల్‌భరో జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఈనెల 10న జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంఎస్ భవన్‌లో రౌండ్ టేండ్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం కార్మికులు, రైతులు వ్యవసాయ కూలీలపై చూపిస్తున్న వివక్షతను నిరసిస్తూ జైల్‌బరో కార్యక్రమం జయప్రదంచేయాలని కోరారు. రైతులు పండించిన పంట చేతికొచ్చే వరకు నమ్మకం లేకుండా పోయిందని, మధ్య దళారుల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కొత్తగా విత్తన చట్టం తీసుకవచ్చి ఆ దోనిలో కొమ్ముకాస్తున్న ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పల్లె వెంకటరెడ్డి, అనంతప్రకాశ్, కొదమగుండ్ల నగేష్, వట్టెపు సైదులు, పాండునాయక్, దుగ్గిబ్రహ్మం, హుస్సేన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉచిత విద్య సద్వినియోగం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.నీరజ అన్నారు. బుధవారం నేరేడుచర్ల ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఇంటర్ విద్యలో ప్రభుత్వం ఎన్నో మార్పులు తీసుకొస్తుందని, ఉచిత విద్యతో పాటు ఇంకా ఎన్నో సౌకర్యాలు, వసతులు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జానకిరామ్‌రెడ్డి, అధ్యాపకులు ప్రణతి, వెంకన్న, శ్రీనివాసులు, సునిత, నరేందర్, ప్రసాద్, అంజయ్య, వీరు, వెన్నెల, అపర్ణ, వీరేష్, సిబ్బంది అన్వేష్, వెంకన్న, దుర్గయ్య, ఖాన్ పాల్గొన్నారు.





## గ్రంథాలయం పరిశీలన

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: పట్టణంలోని గ్రంథాలయాన్ని జిల్లా సెక్రటరీ రామచంద్రునాయక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిరుద్యోగులు ప్రభుత్వ సెలవు రోజుల్లో కూడా గ్రంథాలయాన్ని తెరిచి ఉంచాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దీనిపై ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రామచంద్రనాయక్ తెలిపారు. గ్రంథాలయ పనివేళలను ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కొనసాగించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్‌చార్జి శ్రీధర్‌రెడ్డి, ఉద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

## భగవద్గీత ప్రాముఖ్యతను తెలుసుకోవాలి

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: భగవద్గీత ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని రామాలయం అర్చకులు అన్నారు. బుధవారం శ్రీ వేణుగోపాలస్వామి, సీతారామచంద్రస్వామి వారిదేవాలయంలో భగవద్గీత లోని మొత్తం 18 అధ్యాయాలను మహిళ మణులచేత వివరించడం జరిగింది. 18 అధ్యాయనాల గొప్పతనంపై భక్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు యాదగిరి నాథుని నర్సింహాచార్యులు, మురళి కృష్ణమాచార్యులు, భాస్కరచార్యులు, స్థానాచార్యులు, వెంకట నర్సింహాచార్యులు, గరె భారతమ్మ, వెన్న పద్మ, పోటు మూర్తి, సోమలక్ష్మి పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఆవు మృతి



ప్రజాపక్షం/అడ్డగూడూరు : విద్యుదాఘాతానికి గురై ఆవు మృతి చెందిన సంఘటన అడ్డగూడూరు టౌన్‌లో బుధవారం చోటుచేసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన రైతు బోయపల్లి కంట్లం ఆవు తన వ్యవసాయ పొలం వద్ద మేత మేసుకుంటూ వెళ్తుండగా ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ వైర్లకు తగలడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఆవును చూసి రైతు దంపతులు కన్నీరు మున్నీరయ్యారు. ఆవు విలువ రూ.60 వేలు ఉంటుందని, ప్రభుత్వపరంగా తనను ఆదుకోవాలని రైతు బోయపల్లి కంట్లం ప్రభుత్వాన్ని కోరారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాపక్షం/అడ్డగూడూరు : మండల పరిధిలోని మానాయికుంట గ్రామంలో గ్రామపంచాయతీ నిధులతో రూ.2 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన వాటర్ ప్లాంట్‌ను సర్పంచ్ నాగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ ప్లాంట్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కదారి లింగమల్లు, పంచాయతీ సెక్రటరీ కిరణ్, వార్డు సభ్యులు మార్త వెంకన్న, మహేష్, యాదయ్య, కదారి రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలం పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతీ దివ్యాంగుడికి గుర్తింపు కార్డులు జారీ చేయాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: అర్హులైన ప్రతి దివ్యాంగుడికి వేగవంతంగా గుర్తింపు కార్డులు జారీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మి రెడ్డి ఆదేశించారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు (యూడీఐడీ) కేంద్రాన్ని బుధవారం వారు సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు ఆసుపత్రిలోని యూడీఐడీ కేంద్రంలోని వివిధ విభాగాలను సందర్శించి, వైద్యాధికారులతో కేంద్రం పనితీరు, దివ్యాంగులకు అందించనున్న సేవలు, నమోదు ప్రక్రియల వివరాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను నేరుగా పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి విచారించారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అక్కడి వైద్యులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమణారెడ్డి, మిర్యాలగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీజా రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ), ఆసుపత్రి వైద్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## 108, 102 అంబులెన్సుల సర్వీస్‌పై రివ్యూ సమీక్ష.

ప్రజాపక్షం/భువనగిరి : వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో యాదాద్రి జిల్లా డిఎంహెచ్వో మనోహర్ తో 108, 102 అమ్మఒడి వాహనాల సేవలపై రివ్యూ సమీక్ష చేయడం జరిగింది. జిల్లాలో ప్రజలకు అందుతున్న ఎమర్జెన్సీ సేవలపై 102 అమ్మఒడి వాహనాల గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలు గురించి సమీక్ష చేశారు. ఈ సమీక్షలో యాదాద్రి జిల్లా 108, 102 కోఆర్డినేటర్ ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ సలీం పాల్గొన్నారు. 102 అమ్మఒడి వాహనాలు గర్భిణీ మహిళలకు అందుబాటులో ఉండి సేవలను అందించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ప్రతి ఒక్క గర్భిణీ 102 వాహన అమ్మఒడి సేవలను 1 వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లకు మరియు ఆశ వర్కర్లకు కూడా ఆదేశించారు. ప్రమాద సమయాలలో గర్భిణీగా ఉన్న ప్రతి ఒక్క మహిళ అత్యవసరానికి 108 అంబులెన్స్ సర్వీస్‌ల కొరకు వినియోగించుకోవాలని డిఎంహెచ్వో ప్రజలందరు సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు.



## విబిజి రాంజీ ఫీల్డ్ అసిస్టెంట్ల పస్తులు...

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : విబిజి రాంజీ పథకంలో క్షేత్ర స్థాయిలో జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి 222 మంది ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలల నుండి జీతాలు అందక నానా అవస్థలు పడుతున్నారని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు బబ్బురి శంకర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లు విబిజి రాంజీ చట్టంలో ఉన్నటువంటి పనుల పర్యవేక్షణలో భాగంగా గ్రామంలో జల సిరిలో చేయాల్సిన ఇంటింటికి ఇంకుడు గుంతలు సామూహిక ఇంకుడు గుంతలు బోర్ వెల్ రిచార్జ్ ఫారంపండ్ ఇందిరమ్మ ఇండ్ల అటెండెన్స్ వనమహోత్సవం భాగంగా చెట్ల పెంపకం నర్సరీ సంరక్షణ కూలీలకు ఉపాధి పని కల్పించడంతో పాటు వివిధ పనులలో నిమగ్నమై గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్నప్పటికీ గ్రామ స్థాయిలో పని చేస్తున్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు అందకపోవడం ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని తెలిపారు. ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్క గ్రీన్ చాలెంజ్ ద్వారా ప్రతినెల కిందిస్థాయి సిబ్బందికి ఒకటవ తేదీన జీతాలు ఇవ్వాలని జీఓ ఇచ్చినప్పటికీ అవి ఏవి పట్టనంతగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి క్షేత్రస్థాయి ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ క్షుద్ర రాజకీయాలు మానుకోవాలి

ప్రజాపక్షం/మర్రిగూడ: అంధవిశ్వాసాలను నిర్మూలించాల్సిన ప్రభుత్వ పెద్దలే క్షుద్ర పూజలు అంటూ క్షుద్ర రాజకీయాలకు తెరలేపుతున్నారని,ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మాజీ మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.చిల్లర ఆరోపణలతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారుమాజీ మంత్రి, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు తన్నీరు హరీష్ రావు పై కాంగ్రెస్ నాయకులు కక్షపూరితంగా క్షుద్ర పూజలు చేయించారు అంటూ చిల్లర వ్యాఖ్యలు చేయడం వారి పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నీటి ఎద్దడితో రైతాంగం సతమతమవుతుంటే, గోదావరి నీళ్లను పంపుల ద్వారా ఎత్తిపోయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కార్యనిర్వాహక కార్యదర్శి కొలుకులపల్లి యాదయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి,బూరుగు నాగరాజు,వంగూరి గిరిబాబు,వార్డు సభ్యుడు కొండాపురం నరేష్,ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని మండల విద్యాధికారి నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గాజీనగర్ ఎంపిపిఎస్ పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు ఎంఈవో చేతుల మీదుగా సామూహిక అక్షరాభ్యాసం చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిన ముత్యాలు, సర్పంచ్ బుడిగపాక పార్వతమ్మ వెంకటయ్య, ఉప సర్పంచ్ బత్తుల సత్యనారాయణ పాల్గొన్నారు.





## ప్రజల ప్రాణ రక్షణే పోలీస్ శాఖ ప్రాధాన్యత

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ప్రజల ప్రాణాలను కాపాడడమే ప్రధాన లక్ష్యంగా రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. జిల్లాలో ప్రమాదాలను పూర్తిగా అరికట్టే దిశగా బుధవారం ఆయన అధికారులతో కలిసి పలు ప్రమాదభరిత ప్రాంతాలను పరిశీలించారు. ఎన్.హెచ్ 02, ఎన్.హెచ్ 167 పరిధిలోని వెల్‌కమ్ టూ మిర్యాలగూడ జంక్షన్, నందిపాడు ఎక్స్ రోడ్డు, చిల్లాపురం క్రాస్ రోడ్డు, చింతపల్లి క్రాస్ రోడ్డు, జంకుతండా రోడ్డు, మిర్యాలగూడ అప్రోచ్ రోడ్డు వంటి అత్యంత ప్రమాదకర బ్లాక్ స్పాట్లను సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో నిత్యం ప్రమాదాలు జరగడానికి గల కారణాలను అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, ప్రమాదకర రీతిలో ఓవర్‌టేకింగ్ చేయడం, హెచ్చరిక బోర్డులు లేకపోవడం, రోడ్ మార్కింగ్‌లు చెరిగిపోవడం, అక్రమ పార్కింగ్, రాత్రి వేళల్లో వెలుతురు లేకపోవడం వంటి సమస్యల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ రవి, సీఐలు పి.ఎన్.డి ప్రసాద్, సోమనర్సయ్య, నాగభూషణ్, నాగరాజు, ఎస్.ఐ లక్ష్మయ్య, డి.టి.ఆర్.బి ఇంచార్జ్ రిటైర్డ్ సీఐ అంజయ్య, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, ఎక్సైజ్, ట్రాన్స్‌పోర్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎండి నహీం, మహేందర్ ఎన్నిక




ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) : అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్‌లో జరిగిన నిర్మాణ మహాసభలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఎండి నహీం పేరబోయిన మహేందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి నహీం పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనది, యువతరంలో ప్రగతిశీల అభ్యుదయ భావాలను దేశభక్తిని లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను నైతిక విలువలను మానవత్వాన్ని పాదుకోల్పడానికి అఖిల భారత యువజన సమాఖ్య నిరంతరం కృషి చేస్తుందన్నారు. యువత అనుకుంటే ఏదైనా సాధించవచ్చు అని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థి యువకుల పోరాటం స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు ఇదే స్ఫూర్తితో సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర 3వ మహాసభలను, 8న జరిగే రాష్ట్ర బహిరంగ సభకు యువత పెద్ద ఎత్తున హాజరై విజయవంతం జయప్రదం కోరారు.

## క్విట్ ఇండియా స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకుందాం

ప్రజాపక్షం/తిప్పర్తి :కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడం కోసం జరుగుతున్న జైల్ బరో ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం అన్నారు.బుధవారం మండల కేంద్రంలో సిఐటియు,రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి కరపత్రాలు ఆవిష్కరణ జరిగింది. ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జరిగే జైల్ బరోలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ ప్రభుత్వ విధానాలకు ప్రజా ప్రతిఘటన ను ఆగ్రహాన్ని ఒక హెచ్చరిక లాగా పంపాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మన్నెం బిక్షం,కన్వీనర్ భీమగాని గణేష్,దొంగరి వెంకన్న,కంది దామోదర్ రెడ్డి,మంత్రాల మంగమ్మ,పోకల శశిధర్,మాలె భార్గవి,మైనం శివప్రసాద్,సంకోజు శరత్,తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీల బలోపేతానికి ప్రభుత్వం కృషి

**ప్రజాపక్షం/నడిగూడెం:** అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరిత, సర్పంచ్ దున్న శ్రీనివాస్ లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్ 4లో చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్ ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తుందని, పౌష్టికాహారాన్ని స్వీకరించాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు స్వర్ణ కుమారి, కొండలమ్మ, సవిత, శకుంతల, కవిత, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తుల పంపిణీ



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం దాతల ఆర్థిక సహకారంతో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి నకిరికంటి రవి ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న దంతాల సంధ్యారాణి తన తండ్రి దంతాల బిక్షమయ్య జ్ఞాపకార్థం రూ.6వేల విలువైన క్రీడా దుస్తులను విద్యార్థులకు అందజేశారు. మరో స్కూల్ అసిస్టెంట్ దొంతగాని పావని తన అత్తమామలు బెల్లంకొండ గురువయ్య, చంద్రమ్మల జ్ఞాపకార్థం రూ.6వేల విలువైన క్రీడా దుస్తులను విరాళంగా ఇచ్చారు. ఉపాధ్యాయులు కృష్ణప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంఘం హక్కుల సాధనకు కృషి చేయాలి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** కుమ్మర సంఘం హక్కుల సాధనకు కృషి చేయాలని టిఆర్‌కెఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశ్వర్లు, జిల్లా కన్వీనర్ సలిగంటి శ్రీనివాస్‌లు అన్నారు. బుధవారం మండలంలోని ధర్మాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టిఆర్‌కెఎస్) గ్రామ నూతన కమిటిని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటి నూతన అధ్యక్షుడిగా ఖమ్మంపాటి గురువయ్య, గౌరవ అధ్యక్షుడిగా ఖమ్మంపాటి లింగయ్య, ఉపాధ్యక్షుడిగా సలిగంటి విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వృత్తుల సంక్షేమం కోసం నూతన కమిటి నిరంతరం కృషి చేయాలని కోరారు. రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో సంఘం బలోపేతానికి పలు తీర్మానాలు చేశారు. అనంతరం నూతన కమిటిని శాలువాలతో సత్కరించారు.



## కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ అవసరమైన సమయంలో వైద్యపరీక్షలు చేయించుకోవాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. బుధవారం పట్టణంలోని 19వ వార్డులో స్థానిక కౌన్సిలర్ పిడమర్తి కీర్తి లవన్ ఆధ్వర్యంలో ఏఆర్ ఐ హాస్పటల్ నిర్వాహకులు పాషా సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా కంటి సమస్యలు పెరుగుతున్నాయని, చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారా తీవ్రమైన అనారోగ్యాన్ని నివారించవచ్చన్నారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, షేక్ జహీర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, నాయకులు మాణిక్యం, నాగెల్లి అరుణ్ కుమార్, నాగు నాయక్, సైదులు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభ్యర్థులకు వరం ఎస్టీయు టెట్ మెటీరియల్



**ప్రజాపక్షం/కోదాడ:** డిఎస్సీ టెట్ అభ్యర్థులకు చేయూత నందించేలా ఎస్టీయు సంఘం ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ మెటీరియల్‌ను అత్యంత తక్కువ ధరకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పలు మండలాల ఎంఈవోలు కొనియాడారు. బుధవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో రూ.3వేల విలువైన మెటీరియల్‌ను రూ.500 రూపాయలకే అందించడాన్ని స్వాగతిస్తూ కోదాడ, చిలుకూరు, అనంతగిరి, మునగాల, నడిగూడెం మండలాల ఎంఈవోలు సలీంషరీఫ్, శివకుమారి, తల్లాడ శ్రీనివాస్, పిడతల వెంకటేశ్వర్లు మెటీరియల్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయు జిల్లా అధ్యక్షులు బంధం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పోరాటంతో పాటు సామాజిక బాధ్యతగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.రామచంద్రారెడ్డి, యలగొండ శ్రీనివాస్, కంచుగంటి వెంకటేశ్వర్లు, సత్తూరి బిక్షం, సుదర్శన్, సాదె సురేష్, పుల్లయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బ్లాక్ బెంగాల్ జాతి సుడి మేకకు ఎముకకి శస్త్రచికిత్స



**ప్రజాపక్షం/కోదాడ:** నేరేడుచర్ల పట్టణానికి చెందిన నరేష్ అనే జంతు ప్రేమికుడు పట్టణ ప్రాంతీయ పశువైద్యశాల ఎదురుగానే నివాసం ఉంటూ అరుదైన బ్లాక్ బెంగాల్ జాతి మేకను పెంచుకుంటున్నారు. అది ఆడుతూ పాడుతూ ఇంట్లో నుండి బైయటకు రాగానే అటుగా వెళ్తున్న బైకు తగిలి గూడ ఎముక విరిగింది. అసలే అరుదైన ఔషధ గుణాలున్న పాలిచ్చే జాతిమేక, అందులోనూ రెండు మాసాల గర్భంతో ఉండటంతో దానిని ఎలాగైన బ్రతికించుకోవాలనే తపనతో తెలిసిన వారి ద్వారా ఎముకకి శస్త్రచికిత్స నిమిత్తం కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు మేకను తీసుకవచ్చారు. విరిగిమన మేక కాలు ఎముకను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య కడుపులో పిల్లకి ప్రమాదం నివారించడానికి జనరల్ మత్తు బదులు స్థానిక మత్తు మాత్రమే ఇచ్చి ఎముకకి శస్త్రచికిత్స నిర్వహించారు. బైక్ గట్టిగా తగలడంతో విరిగిన ఎముకలు ఒకదానిపై ఒకటి చేరిలోనికి పొదుచుకుని పోవడంతో రెండు చివరలను జత చేయడానికి అతికష్టంతో మూడుగంటల పాటు శ్రమించి ప్లేట్ మరియు, రాడ్ అమర్చి విజయవంతంగా ఎముకలను అతికించి శస్త్ర చికిత్స ముగించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సిరిపురపు సురేంద్ర, సిబ్బంది శివ, చంద్రకళ, సాగర్ పాల్గొన్నారు.

## చలిమెడ వద్ద ఎలక్ట్రిక్ జేబీఎస్ బస్సులు ఆపాలి



**ప్రజాపక్షం/మునుగోడు:** మునుగోడు మండలంలోని చలిమెడ గ్రామ బస్టాప్ వద్ద ఎలక్ట్రిక్ జేబీఎస్ బస్సులను నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బండమిది యాదయ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం,గ్రామస్తులు బుధవారం నల్గొండ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బండమిది యాదయ్య మాట్లాడుతూ చలిమెడ బస్టాప్ నుంచి నాలుగు గ్రామాల ప్రజలు నిత్యం నల్లగొండ,హైదరాబాద్‌తో పాటు ఇతర దూర ప్రాంతాలకు ప్రయాణిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఎలక్ట్రిక్ జేబీఎస్ బస్సులు చలిమెడ బస్టాప్ వద్ద ఆగకుండా వెళ్లిపోతుండటంతో విద్యార్థులు,ఉద్యోగులు,మహిళలు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అందువల్ల ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని చలిమెడ బస్టాప్ వద్ద ఎలక్ట్రిక్ జేబీఎస్ బస్సులను తప్పనిసరిగా నిలిపేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిపో మేనేజర్‌ను కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఉపసర్పంచ్ అవిశెట్టి మల్లేష్,గిల్ల సతీష్ కుమార్,కట్ట దశరథ్,రాజు,సుధాకర్,సైదులు,శంకర్,శ్రీరాములు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటించాలి

**ప్రజాపక్షం/మోతె :** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ బి. లచ్చిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ఎవరు డబ్బులు ఫ్రీగా ఇవ్వరని ఎక్కువ మొత్తంలో డబ్బులు ఆశ చూపి మనకు వాట్సాప్‌లో, ఫేస్‌బుక్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేసి మోసపోవద్దన్నారు. లోన్ యాప్‌ల మాయలో పడి అవసరానికి డబ్బులు వస్తాయని సైబర్ మోసగాళ్ళ ఉచ్చులో పడి ఆర్థికంగా నష్టపోవద్దని చెప్పారు. పిల్లలు ఎవరు ఫోన్ లలో బెట్టింగ్ వ్యాపారం చేయవద్దని ఫోన్‌పట్ల అవగాహన లేని తల్లిదండ్రులకు తెలియకుండా కొత్త కొత్త యాప్‌లు డౌన్‌లోడ్ చేయవద్దని సూచించారు. ఏఎస్ఐ పి. మల్లయ్య, సిబ్బంది హెచ్‌ఎం శోభాబాయ్, లింగయ్య, లింగరాజు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను ఆదుకోవడమే నా లక్ష్యం : పటేల్

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** కాంగ్రెస్ పార్టీ బాధిత కుటుంబాలను ఆదుకోవడమే నా లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని బంజారాహిల్స్ తండాకు చెందిన మాజీ ఎంపిటిసి సునావత్ రమేష్ కొన్ని రోజులు పక్షవాతంతో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆయన పరామర్శించారు. బుధవారం బాధితుడు రమేష్, భార్య సునావత్ జయమ్మకు రూ.10వేల నగదును ఆర్థిక సహాయం అందజేసి మాట్లాడారు. వైద్య సహాయం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శ్రీరాములు గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ షఫీ ఉల్లా, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మేఘ్య తండ సర్పంచ్ భూక్య రాజు నాయక్ పాల్గొన్నారు.

## 15లోగా కెవైసి చేయించుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈనెల 15లోపు కెవైసి చేయించుకోవాలని భారత్, హెచ్‌పి, ఇండియన్ గ్యాస్ డీలర్లు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల భారత్ గ్యాస్ కార్యాలయంలో సూర్యాపేట జిల్లా గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈనెల 15లోపు గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతి ఒక్కరు కెవైసి చేయించుకోవాలని లేనిపక్షంలో గ్యాస్ బందతోపాటు సబ్సిడి రాదని తెలిపారు. అంతేకాకుండా అట్టి వినియోగదారుడు కమర్షియల్ ధరేటుకు సిలిండర్ తీసుకోవాల్సి వస్తుందన్నారు. కెవైసి సమీపంలోని గ్యాస్ డీలర్ల వద్దగాని, గ్యాస్ డెలవరి బాయ్ వద్ద గాని కెవైసి చేయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు ఇరిగి కోటేశ్వరి, తోట శ్యాంప్రసాద్, పోలోజు శారద, ధరావత్ రామకృష్ణ, గుండవనేని రాజశేఖర్ రావు, సంకినేని గోపాల్ రావులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో మాక్ ఎన్నికలు



**ప్రజాపక్షం/మునగాల:** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థుల బాడీ ఎన్నికలను బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ కె. వీరబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు పూర్తిగా గ్రామ పంచాయతీ ఎన్నికల మాదిరిగానే నిర్వహించడంఎంతో ఆశ్చర్యాన్ని కలిగించింది. హెడ్ బాయ్, హెడ్ గర్ల్స్‌గా ఎన్నికైన విద్యార్థులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్‌దయాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌ఛార్జి రామకృష్ణ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జైల్‌భరోను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఆగష్టు 10వ తేదీన జరిగే జైల్‌భరోను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహా రెడ్డి భవన్‌లో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం డివిజన్ కమిటిల ఆధ్వర్యంలో ఆగష్టు 10న జరిగే జైల్‌భరోను జయప్రదం చేయాలని రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మద్దెల జ్యోతి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వెల్పుల వెంకన్న, ప్రజాసంఘాల జిల్లా నాయకులు బొమ్మిడి లక్ష్మి నారాయణ, జె. నరసింహారావు పాల్గొన్నారు.



## కర్ణాటక పిసిసి అధ్యక్షుడిని ఆహ్వానం

**ప్రజాపక్షం/మునుగోడు :** బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ గౌడ్ఆగస్టు 7న బెంగళూరు వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న జాతీయ ఓబిసి 11వ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ మంగళవారం కర్ణాటక పిసి అధ్యక్షులు బికె హరిప్రసాద్‌ను బిసి నేతలు ఆహ్వానించారు.బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ గౌడ్ ఇతర బిసి నేతలతో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.జాతీయ నేతల మార్గదర్శకంలో మహాసభబిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీ జాజుల శ్రీనివాస్ గౌడ్ మార్గదర్శకత్వంలో ఈజాతీయ ఓబిసి మహాసభ జరుగుతుందని తెలిపారు.ఆయన వెంట జాతీయ బిసి ప్రతినిధులు భవన్ రామ్ తైవడే, సచిన్ రాజోర్కర్,తాటికొండ విక్రమ్ గౌడ్,కనకాల శ్యామ్ కురుమ,రావుల కోల్ నరేష్ ప్రజాపతి,లక్ష్మణ్ జిత్ తదితరులు ఉన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవానికి విశారదన్ మహారాజు




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని బీసీ , ఎస్‌సి,ఎస్‌టి,జేఏసి జిల్లా అధ్యక్షులు నెల్లికంటి రాఘవేంద్ర యాదవ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నూతన కార్యాలయ ప్రారంభోత్సవని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో డోల్ దెబ్బ మల్గ యాదయ్య,ధర్మ సమాజ్ పార్టీ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎల్లయ్య,జగన్, వంశీ, రవి,వినోద్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## పచ్చదనమే ప్రగతికి చిరునామా

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో చందుపట్ల గ్రామంలో రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ దిగోజు లత వెంకటాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధితో పాటు పచ్చదనం పెంపునకు గ్రామ పంచాయతీ కృషి చేస్తోందని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం అందరి బాధ్యత అని అన్నారు.ప్రజల భాగస్వామ్యంతోనే హరిత గ్రామ లక్ష్యం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.తెలంగాణ సంస్కృతిక కళాకారుల బృందానికి చెందిన వేముల పుష్పక్క పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓర్సు మంజుల శ్రీను, వార్డు సభ్యులు,ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, ఉపాధి హామీ కూలీలు,గ్రామస్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వాటాను విక్రయించే యోచనను ఉపసంహరించుకోవాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఎల్ఐసిలో ఆఫర్ ఫర్ సేల్ పేరుతో ప్రభుత్వ వాటా (ఎఫ్‌పిఓ) 6.5 ని విక్రయించే యోచనను తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ సూర్యాపేట బ్రాంచ్ అధ్యక్షుడు ఎల్. మోహన్‌సింగ్ డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ దేశవ్యాప్త పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో ఐసియు ఇయు ఆధ్వర్యంలో బుధవారం నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాను ఖాతాదారులకు అనుగుణంగా బలోపేతం చేసేలా కృషి చేయాలి కానీ నిర్వీర్యం చేసే అనాలోచిత నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరారు. ఆఫర్ ఫర్ సేల్ పేరుతో కేంద్ర ప్రభుత్వం రూ.31వేల కోట్లను విక్రయించాలని చూస్తుందని దీనివలన ప్రమాదకరంగా మారే పరిస్థితులు తలెత్తుతాయని దీనిని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి. ప్రభాకర్, కె. రామయ్య, చాంద్ పాషా, శంకర్, శివకుమార్, సంజీవయ్య, హరిశంకర్, రామకృష్ణ, సువర్ణ, సందీప్, బాలు పాల్గొన్నారు.

## సమగ్ర అభివృద్ధి ప్రణాళిక,జలసిరి పనులపై సమీక్ష



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** ప్రస్తుతం కొనసాగుతున్న సమగ్ర అభివృద్ధి ప్రణాళి కకు సంబంధించి మండలంలోని గ్రామ పంచాయతీల నుండి 2 రోజుల్లో సంబంధిత మండల స్థాయి డిపార్ట్‌మెంట్ అధికారుల నుండి పూర్తి సమాచారం సేకరించాలని డిఆర్‌డిఓ శేఖర్ రెడి పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు.మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలసిరి పనులపై ప్రత్యేక దృష్టిఅలాగే రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జలసిరి కార్యక్రమా లపై సమీక్షించారు.ముఖ్యంగా పంట కుంటలు,ఊట కుంటలు, ఇంకుడు గుంతలు,కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, ట్రెంచ్ ఎండ్ పాయింట్ ఇంకుడు గుంతలు, బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్, గ్రూప్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ వంటి పనులను గ్రామాల్లో విరివిగా చేపట్టి భూగర్భ జలాలను పెంచేందుకు కృషి చేయాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.వెంకటయ్య,ఇంచార్జ్ ఎంపిఓ సత్యనారాయణ,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## 'సర్' ఇఎఫ్ఎస్ డిజిటల్‌లైజేషన్ పూర్తి



**ప్రజాపక్షం/చింతపల్లి :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారములు డిజిటలైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని మండల సహాయ ఎన్నికల నమోదు అధికారి తాసిల్దార్ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో పలు పార్టీల ప్రతినిధులతో సమావేశమై మాట్లాడారు. మండలంలో మొత్తం 56 పోలింగ్ స్టేషన్లు ఉండగా, మొత్తం 45,727 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వీరిలో 40,598 ఎన్యుమరేషన్ ఫారములు డిజిటలైజేషన్ పూర్తయి 88.78 శాతం పురోగతిని నమోదు చేసిందన్నారు. మొత్తం 5,129 అన్‌కలెక్టబుల్ ఎన్యుమరేషన్ ఫారములు గుర్తించబడగా, మరణించిన వారు 1,086, ఇతర ప్రాంతాలకు మారిన వారు 1,231, ఇప్పటికే ఇతర చోట్ల నమోదు అయిన వారు 2,790, గృహంలో అందుబాటులో లేని వారు 22 అని ఈ జాబితా గురించి అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించబడిందని ఆమె తెలిపారు. అదేవిధంగా, పోలిం గ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పా టు అంశాలపై రాజకీయ పార్టీల సూచనలు, అభిప్రాయాలను స్వీకరించామని తాసిల్దార్ విజయలక్ష్మి తెలిపారు.

## దాతల సహాయం అభినందనీయం

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్యాగం పెద్దిరెడ్డిమండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీకి చెందిన లింగాల లాలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాలనీ గ్రామస్తులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్యాగం పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో అనుముల శ్రీను, అనుముల అంజయ్య,ఈగల ఎల్లయ్య,పిట్టల తిరుమల్,మహేశ్వరం వెంకన్న తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుమారుడు లింగాల ఏడుకొండలును ఓదార్చి 100 కేజీల బియ్యం, 7000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్యాగం అంజిరెడ్డి,సొసైటీ చైర్మన్ పిట్టల కృష్ణ, ఎస్‌కె సుభాని,నాగిండ్ల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



## టెక్నాలజీని వాడాలి కానీ బానిసలు కావొద్దు

**ప్రజాపక్షం/చింతపల్లి :** విద్యార్థులు టెక్నాలజీ ఉపయోగించి అభివృద్ధి చెందాలని, కానీ వాటికి బానిసలు కావద్దని స్థానిక ఎస్సై ముత్యాల రామ్మూర్తి అన్నారు. మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్ గోడకొండ్లలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎస్ఐ రామ్మూర్తి సైబర్ నేరాల పట్ల బుధవారం అవగాహనా కల్పించారు. గుర్తు తెలియని నెంబర్ల నుంచి ఫోన్ కాల్‌లతో ఓటిపిలు, డిజిటల్ అరెస్టుల పేరిట జరిగే మోసాల గురించి, జరిగే నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.





## నిశ్చితార్థ కార్యక్రమానికి ఎమ్మెల్సీ

**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొలుగూరి నరసింహ కుమార్తె నిశ్చితార్థ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,వారి దాంపత్య జీవితం ఆనందంగా,ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.బొలుగూరి నరసింహ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గురిజ రామచంద్రం,సురిగి చలపతి,చాపల శ్రీను,గోస్కొండ లింగయ్య,ఈదులకంటి కైలాస్,ఉప్పు నూతల రమేష్,ఎండి జానీ పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/మునుగోడు:** మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు పందుల భాస్కర్ కుమార్తె వైష్ణవి, కొడుకు కృతిక్ అభిరామ్ ల నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈకార్యక్రమానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్ లు వేరువేరుగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. పెద్ద ఎత్తున హాజరైన నాయకులుఈ కార్యక్రమంలో పాల్వాయి చెన్నారెడ్డి,ఈదులకంటి కైలాస్,ఆరెళ్ల సైదులు,ముచ్చపోతుల నరసింహ,సాగర్ల లింగస్వామిపాల్గొన్నారు.

## నీటి వనరులకు అనుగుణంగా...



**ప్రజాపక్షం/చివ్వేంల :** రైతులు నీటి వనరులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గుంజలూరు గ్రామంలో కంది, కూరగాయల పంటలను పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు వరిసాగు విస్తీర్ణాన్ని తగ్గించాలన్నారు. తక్కువ నీటితో అధిక విస్తీర్ణంలో సాగు చేయగల ఆరుతడి పంటలు అయిన కంది, పెసర, మినుములు, జొన్నలు, చిరుధాన్యాలు, కూరగాయ పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగయ్య, మండల వ్యవసాయ అధికారి డి. వెంకటేశ్వర్లు, మండల తహశీల్దార్ చంద్రశేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారులు మానస, శైలజ, సరిత, శ్రీశైలం, ఉద్యాన విస్తరణ అధికారి సుధాకర్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## 'అత్యాశ' కథకు ప్రశంసలు

**ప్రజాపక్షం/మర్రిగూడ :** మండలంలోని జడ్‌పి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని కే.తేజశ్రీ రచించిన "అత్యాశ" అనే నీతి కథ అందరి ప్రశంసలు అందుకుంటోంది.పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు కత్తి కృష్ణారెడ్డి ప్రోత్సాహం,మార్గదర్శకత్వంతో విద్యార్థిని ఈ కథను రచించింది.సాయిరెడ్డిగూడెంకు చెందిన కుమ్మరి సోమయ్య జీవితాన్ని ఆధారంగా తీసుకుని అత్యాశ వల్ల కలిగే నష్టాలను,కష్టపడి పనిచేయడం వల్ల జీవితంలో సాధించే విజయాలను కథలో చక్కగా వివరించింది.ఆశతో కష్టపడాలి కానీ అత్యాశ పనికిరాదు అనే నీతిని సరళమైన భాషలో హృద్యంగా తెలియజేసిన తేజ శ్రీ రచనను ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు అభినందించారు.

## డ్రగ్స్‌పై అవగాహన

**ప్రజాపక్షం/డిండి;** డ్రగ్స్, గంజాయి మహమ్మారిని పారదోలేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలగాలని అక్కడ అలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని డిండి ఎస్‌ఐ బాలకృష్ణ అన్నారు. బుధవారం డిండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ జాగరుకత దివాస్ సందర్భంగా సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ వలన ఎంతో మంది జీవితాలను పోగొట్టుకున్నారని విద్యార్థులు అలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ గోపాల్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ షాపు ప్రారంభం...

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలంలోని గోనబోయినపల్లి గ్రామంలోని గత కొంత కాలంగా 8వ రేషన్ షాపు డీలర్ లేక ఇంచార్జి డీలర్‌లతో రేషన్ పంపిణి జరిగేది. ఇటీవల ఖాళీగా ఉన్న డీలర్ పోస్టులను భర్తీ చేయడంలో షాప్ నెంబర్ 8కి నూతన డీలర్‌గా గోనబోయినపల్లి గ్రామానికి చెందిన వరిమల్ల మల్లేష్ నియామకమయ్యారు. నూతనంగా బుధవారం రేషన్ షాపును సర్పంచ్ బాలనారాయణ, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు బద్దెల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మీ, ఉప సర్పంచ్ బాల్‌లింగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భాధ్యత స్వీకరణ

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల ఎస్‌హెచ్‌వోగా వి. సైదులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. యాదగిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై గుండాల పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన పోలీసింగ్ సేవలు అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈసందర్భంగా పోలీస్ సిబ్బంది నూతన ఎస్‌హెచ్‌వోకు శుభాకాంక్షలు తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తం

**ప్రజాపక్షం/చింతలపాలెం :** సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ పరమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సురక్ష కా తిరంగా టువర్డ్స్ ఏ సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి ప్రసన్న, ఉపాధ్యాయ బృందం, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మయ్య, పోలీస్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అవగాహన సదస్సు

**ప్రజాపక్షం /రామన్నపేట :** శోభనాద్రిపురం గ్రామంలో సర్పంచ్ కంచి మధుసూదన్ ఆధ్వర్యంలో గ్రామంలో మార్నింగ్ వాక్ కార్యక్రమం నిర్వహించి, 4 రకాల చెత్త వేరు చేసే ప్రక్రియ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, తద్వారా భూగర్భ జలాన్ని పెంచుకోవాలని, పారిశుద్ధ సమస్యలు తలెత్తకుండా ఉంటాయని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ పాలక వర్గ సభ్యులు, గ్రామ లైన్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## గెజిటెడ్ సంతకాలు పెట్టని అధికారులు....

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో విచిత్ర పరిస్థితులు నెలకొన్నాయి. దేవుడు వరమిచ్చిన కానీ పూజారి కరునించని పరిస్థితి మండలంలో నెలకొంది. రేషన్ కార్డులు ఉన్న ప్రతి పేదింటి ఆడ బిడ్డ పెళ్లి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఆడబిడ్డకు కొంత ఉపశమనంగా కళ్యాణలక్ష్మీ పథకం ఉంటుందని భావించిన ఆడబిడ్డ తల్లిదండ్రులకు గెజిటెడ్ అధికారుల సంతకాల రూపంలో పెద్ద ముప్పుగా మారింది. నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిరిగినా ఏ అధికారి కూడా సంతకాలు పెట్టని పరిస్థితి నెలకొనడంతో చేసేదేమిలేక లబ్దిదారులు వెనుదిగుతున్నారు. కళ్యాణ లక్ష్మీ పథకం పొందాలంటే గెజిటెడ్ సంతకాలు ముఖ్యంగా ఉన్న నేపథ్యంలో ఆఫీసుల చుట్టూ నెలల తరబడి తిరుగుతున్న అధికారులు సంతకాలు చేయకపోవడంతో కళ్యాణ లక్ష్మీ ఫైల్స్ పెండింగ్‌లో ఉండడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేడంలో జాప్యం జరుగుతుంది. ఇప్పటికైనా నిబంధనలు సడలించడం లేదా ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఏదో ఒక శాఖ అధికారికి బాధ్యతలు అప్పగించాలని ఆడబిడ్డల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దేశంలో బీసీలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే మండల్ కమిషన్ చేసిన ప్రధాన సిఫారసులన్నింటినీ కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ కోరారు. బెంగళూరు నగరంలో ఆగస్టు 7న నిర్వహించే అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభలకు ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి వందలాది మంది ప్రతినిధులు ప్రత్యేక బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. ఈ బస్సులను ప్రయాణానికి సన్నాహకంగా ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో 27 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 1990 ఆగస్టు 7న అప్పటి ప్రధాని విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ లోక్‌సభ వేదికగా చారిత్రాత్మక ప్రకటన చేశారని గుర్తుచేశారు. ఆ రోజును పురస్కరించుకుని ప్రతి ఏటా ఆగస్టు 7న మండల్ దివస్, సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. దేశ జనాభాలో సగం కంటే ఎక్కువగా ఉన్న బీసీలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడే రాజకీయ ప్రాతినిధ్యం లభించి పూర్తి న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, బంటు కవిత, తుపాకుల తుకారం, నక్క నాగరాజు, మల్లికార్జున యాదవ్, సంపత్ నాయుడు, గజ్జల సత్యరాజు, సంధ్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యా వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిపోయిందని బిఆర్ఎస్ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విమర్శించారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని వివిధ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను, స్థానిక గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులను ఆయన కలసి మాట్లాడారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తన నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగాన్ని ఉద్ధరిస్తామని చెప్పి అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి బాధ్యతల్లో ఉండి కూడా ఆ వ్యవస్థ పురోగతిని పట్టించుకోలేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో ఎంతో అద్భుతంగా వెలిగిన గురుకుల వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తోందన్నారు. వేరే రాష్ట్రాల్లో విద్యా రంగానికి గుజరాత్‌లో 21 శాతం, అస్సాంలో 18 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో బడ్జెట్ కేటాయింపులు చేస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం కేవలం 8 శాతం నిధులు మాత్రమే కేటాయించి వాటిని కూడా సరిగ్గా ఖర్చు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 27 వేల పాఠశాలలను కేవలం 4 వేలకు కుదిస్తామని చెప్పడం విద్యా రంగం పట్ల ప్రభుత్వానికున్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. 317 జీవో రద్దుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన సిపిఎస్ రద్దు ఓపిఎస్ పునరుద్ధరణ హామీని పూర్తిగా పక్కనబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు సిద్ధు, మగ్గం ఇలియాస్, దినేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** బాల్యవివాహాలు బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని స్కోప్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ కురుమేటి యాదయ్య పిలుపునిచ్చారు. ఆయన బుధవారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలోని మానస విద్యా మందిర్ విద్యార్థినులకు స్కోప్ మరియు నీడ్స్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల కార్మికుల వ్యవస్థ, బాల్య వివాల వ్యవస్థపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ, బాలల హక్కులు పరిరక్షణకొరకు ప్రభుత్వం 1098,100, 108, 112, తదితర టోల్ ఫ్రీ నెంబర్ల ఏర్పాటు చేసిందని అత్యవసర పరిస్థితిలో బాలికలు ఉపయోగించుకోవాలని తెలిపారు. అనం తరం విద్యార్థుల చేత బాల్య వివాహాల నిర్మూలన కొరకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నీడ్స్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ కే.శ్రీశైలం, పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సోనీ, పాఠశాల ఉపాధ్యాబృందం, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.





## అంతర్గత సిసిరోడ్ల నిర్మాణం పనులు

**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపాలిటీ పరిధిలో 3 కోట్ల రూపాయల నిధులతో మంజూరై అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులను బుధవారం 5వ వార్డులో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు , మున్సిపల్ కమిషనర్ మల్లేశం కౌన్సిలర్లతో కలిసి కొబ్బరికాయలు కొట్టి సిసిరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో నాణ్యమైన మౌళిక వసతులు కల్పించేందకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారిచంద్రశేఖర్ , సామ సుజాతధనమ్మ, జెల్ల ధనమ్మశ్రీనివాసులు , కొంరెడ్డి మధు, కోడి సుష్మావెంకన్న, మేనేజర్ రాములు , సాయి భరద్వాజ్ , సాయిరాం , అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు ప్రత్యేక చట్టం అవసరం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ప్రధాన డిమాండ్లన్నింటినీ ప్రభుత్వం అమలు చేయాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్, బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, గుడిపాటి కోటయ్య, బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు కోరారు. బుధవారం మిర్యాలగూడలో ఈ నెల 9న నల్గొండలో నిర్వహించనున్న బీసీల న్యాయ పోరాట సభకు సంబంధించిన పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్దాలు గడిచినా బీసీ వర్గాల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి కోటయ్య, మెండె వెంకట్, మాలి సైదులు, అంబటి శ్రీను, గోశిక దయాకర్, బంటు నాగేందర్, పసుల కాశి యాదవ్, అనంతుల అంజయ్య, జెల్లా సత్యనారాయణ, రాములు గౌడ్, పున్న రాములు, తోట వెంకటేశ్వర్లు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తం

**ప్రజాపక్షం/నందికొండ:** హిల్ కాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ సతీష్ ఆధ్వర్యంలో హిల్ కాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ సతీష్ చంద్ర,అధ్యాపకులు వెంకటయ్య,గోపాలకృష్ణ,మెరీనా,సైదమ్మ,మాధురి , రవీందర్,జనార్ధన్ లు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన ఎఐటియుసి నాయకులు

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** స్థానిక పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై పాండును ఏఐటీయూసీ మండల కమిటీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు పూలమోని శంకర్, దుబ్బాక సంజీవులు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం, ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ తో పరస్పర సహకారంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలయ్య, దశరథ, రాములు ఏఐటియుసి కార్యకర్తలు పాల్గొన్నారు.



# తల్లిపాలే శిశువుకు సంపూర్ణ ఆహారం







**ప్రజాపక్షం/చండూరు:** తల్లి పాలు బిడ్డలకు అమృతం లాంటిదని బంగారిగడ్డ సర్పంచ్ బోయపల్లి సునీత శ్రీనివాసులు అన్నారు. బుధవారం బంగారిగడ్డ గ్రామంలో అంగన్వాడీ అధ్వర్యంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ బోయపల్లి సునీత శ్రీనివాసులు ముఖ్య అతిధిగా హాజరై హాజరై మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రుపాలు తప్పకుండా పట్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ యాదమ్మ , పంచాయితీ కార్యదర్శి ఏరుకొండ కోటి , ఉప సర్పంచ్ మహ్మద్ మహబూబ్ , వార్డు మెంబర్లు తలారి ముత్తయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి సహజ రక్షణగా ఉపయోగపడతాయని ఐసిడిఎస్, సిడిపివో పార్వతమ్మ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ 13వ అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. పిల్లలకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నిర్మల, అంగన్‌వాడీ టీచర్ మాలతి, రాజేష్, ఎఎన్ఎం, ఆశ వర్కర్లు, బాలింతలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** పుట్టిన బిడ్డకు గంటలోపే తల్లి పాలు పట్టించడం అత్యంత అవసరమని, మొదటి ఆరునెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త ఎన్.సుగంధి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గడ్డిపల్లిలోని అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు భాషిర అనిత తోపాటు 16 మంది గర్భీణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నడిగూడెం:** అప్పుడే పుట్టిన బిడ్డకు గంట లోపు తల్లిపాలు పట్టించినట్లయితే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని వైద్యాధికారి రమేష్‌బాబు, సర్పంచ్ చక్రాల ఉమా పిచ్చయ్య లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కాగితరామచంద్రాపురంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విజయ, ప్రధానోపాధ్యాయులు కొల్లు నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు దోసపాటి ప్రమీల పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో బారసాల,అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. పెద్ద ఎత్తున హాజరైన ప్రజలుకార్యక్రమంలో వార్డు సభ్యులు బకరం జనార్దన్, అమనగంటి అయిలయ్య,నాయకులు బోయపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మర్రిగూడ:**భీమ్లా తండాలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. .కార్యక్రమంలో సూపర్వైజర్ యశోద,అంగన్వాడీ టీచర్లు దాని,సరళ,



ఆశా వర్కర్ విజయ,గర్భిణీలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** అమ్మపాలు అమృతంతో సమానమని సర్పంచ్ పాలకి సురేష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని దోరకుంట గ్రామంలో అంగన్‌వాడీ 1, 2, 3, 4 కేంద్రాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అన్నప్రాసన, అక్షరాభ్యాసం, పుట్టిన రోజు వేడుక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిపిఓ కిరణ్మయి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమణ, గ్రామ ఉపసర్పంచ్ రమాదేవి, వార్డు నెంబర్లు జాను, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నకిరేకల్ :** తల్లిపాలే శిశువుకు సంపూర్ణ ఆరోగ్యం తో పాటు వ్యాధి నిరోధక శక్తిని అందిస్తాయని ఏరియా ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ ఇందిర,ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ ఆస్రా అంజూమ్ పేర్కొన్నారు.బుధవారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రి లో అంగన్వాడి కేంద్రం 5 ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు డెలివరీ అయిన గంటలోపు మర్రు పాలు పట్టించాలని, పిల్లలకు ఆరు నెలల దాకా కచ్చితంగా తల్లిపాలు పట్టించాలని సూచించారు. తల్లిపాలు తాగడం వల్ల పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని,తల్లి బిడ్డలకు మధ్య అనుబంధం పెరుగుతుందని,తల్లిపాలు బిడ్డ మేధాశక్తి మెరుగుపరచడానికి తోడ్పడతాయని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ స్వాతి,రమణ,కృష్ణవేణి,ఝాన్సీ,అరుణ అంగన్వాడి సూపర్వైజర్స్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బీబీనగర్ :** పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి పాలే స్వచ్ఛమైన పోషకాహారమని ఎర్రబెట్టతండ రామగుండం తండా సర్పంచులు గోపి నాయక్ సరోజ అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రబెట్టి తండా, రామనగుండ్ల తండా గ్రామాల్లో గల అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ పుట్టిన ప్రతి శిశువుకు తల్లి పాలు అమృతం లాంటివని తల్లిపాలు వ్యాధి నిరోధక శక్తిని ఇస్తాయని ప్రతి బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బానోత్ కమల, సునీత, ఉపాధ్యాయులు రమాదేవి, పంచాయతీ కార్యదర్శులు విద్యా, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## రిపోర్టర్ రవికుమార్ మృతికి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నివాళి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలానికి చెందిన సాక్షి విలేకరి, ఆర్ఎంపీ వైద్యుడు దుగ్యాల రవికుమార్ అనారోగ్యంతో మృతి చెందడం పాత్రికేయ లోకంలో తీవ్ర విషాదాన్ని నింపింది. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, రవికుమార్ నివాసానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల నిర్వహణ కోసం కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.దుగ్యాల రవికుమార్ ఎన్నో సంవత్సరాలుగా తుర్కపల్లి మండలంలో ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువస్తూ సాక్షి విలేకరిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన రచనల ద్వారా విశేష కృషి చేసి, పాత్రికేయ వృత్తిలో తన కంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ప్రభుత్వ పరంగా రిపోర్టర్లకు సపోర్ట్‌గా ఉంటామని ఆయన అన్నారు. ఆయన మృతి పట్ల పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్నేహితులు, అభిమానులు తీవ్ర



దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రవికుమార్ సేవలను స్మరించుకుంటూ పలువురు నివాళులర్పించారు.

## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/రామన్నపేట :** నకిరేకల్ శాసనసభ్యులు తెలంగాణ ప్రభుత్వ విప్ వేముల వీరేశం సహాయ సహకారంతో మంజూరైనటువంటి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రామన్నపేట మండలం వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, వార్డుసభ్యులు మోటే మహేష్, కందుల అండాలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండ అంజిరెడ్డి, అక్క యాదయ్య, పిట్ట రామిరెడ్డి, శంబాల వెంకన్న, చింతల కృష్ణ, గొలుసుల ప్రసాద్, మాల్గా వెంకటేష్ పాల్గొన్నారు.

## తుర్కపల్లి ఎస్ఐగా శివకృష్ణ

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌కు నూతన సబ్‌ఇన్స్పెక్టర్ (ఎస్ఐ)గా శివకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు సత్వర, పారదర్శక పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని ఆయన కోరారు.

## ఆలేరు ఎస్‌హెచ్‌ఒగా ఉదయ్ కిరణ్

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు పోలీస్ స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఒ)గా జి.ఉదయ్ కిరణ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఆలేరు ఎస్‌హెచ్‌ఒగా విధులు నిర్వహించిన డి. యాలాద్రి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో జి. ఉదయ్ కిరణ్ నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా జి. ఉదయ్ కిరణ్ తెలిపారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా పలువురు వారిని శాలువాతో సన్మానించారు.

## సైబర్ మోసాల బారిన పడుతున్న విద్యావంతులు

జిల్లా ఎస్పి కె. నరసింహ

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** విద్యావంతులే ఎక్కువగా సైబర్ మోసాల బారిన పడుతున్నారని జిల్లా ఎస్పి కె. నరసింహ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం సూర్యాపేట రూరల్ పరిధిలోని చందన ఫార్మసీ కళాశాలలో ఆగష్టు 15 సందర్భంగా సురక్షా కా తిరంగా సైబర్ స్వతంత్ర తెలంగాణ కార్యక్రమంలో భాగంగా అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగష్టు మాసమంతా ప్రజలను, యువతను సైబర్ నేరాలపై చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియా వేదికగా అత్యధికంగా ఈ మోసాలు జరుగుతున్నాయన్నారు. ప్రజలు అత్యాశను, అవసరాలను, అవగాహన లోపాన్ని ఆసరగా చేసుకుని ఎక్కడో ఉన్న సైబర్ మోసగాళ్లు ప్రజలకు ఆర్థిక నష్టం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. తక్కువ పెట్టుబడితో తక్కువ రోజుల్లోనే ఎక్కువ లాభాలు వస్తాయని, తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తామని చెప్పే మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. సైబర్ మోసాలు జరుగుతున్న విధానాన్ని పాటల రూపంలో పోలీస్ కళాబృందం విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైబర్ సెక్యూరిటి సెల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మి నారాయణ, రూరల్ ఎస్ఐ అనిల్, షీ టీం ఎస్ఐ నీలిమ, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, సైబర్ సెక్యూరిటి సెల్ సిబ్బంది, రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

